# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 18-06-2024**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2024-06-18 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2024-06-19 | 2024-06-20 | 2024-06-21 | 2024-06-22 | 2024-06-23 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 10.0 | 4.0 | 0.0 | 2.0 | 2.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.0 | 35.6 | 35.5 | 35.8 | 36.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.5 | 24.8 | 24.6 | 25.0 | 25.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 76 | 73 | 75 | 77 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 69 | 66 | 58 | 61 | 60 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8 | 8 | 8 | 8 | 8 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 250 | 250 | 250 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 5 | 6 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 35-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-25 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వేరుశనగ విత్తదలచిన రైతులు తప్పనిసరిగా రాక్సిల్ (టేబుకోనజోల్ + కార్బండిజెం) 1 గ్రా./కేజీ + ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. @ 1 మి.లీ./కేజీ విత్తనానికి చొ.న విత్తన శుద్ధి చేసి విత్తనాన్ని సిద్ధం చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా□లీ□ నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు విశిష్ట, నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ 3 గ్రా./కేజి (లేక) టేబుకోనజోల్ 1 గ్రా./ కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| వరి | • ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి. • ప్రస్తుతం నారుమడులు మరియు పిలక దశలో వున్న వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుతం అక్కడక్కడ వర్ష సూచన ఉన్నందున వర్షాధారంగా చిరు ధాన్యపు పంటలు విత్తే రైతులు జూన్ రెండో పక్షం నుంచి జులై మొదటి పక్షం వరకు విత్తుకోవాలి. • విత్తే ముందు 10-12 గంటల సేపు గింజలు నానబెట్టి, ఆరబెట్టి పొలంలో పలుచగా వెదజల్లుకోవాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుత పరిస్థితులలో టమోట పంటలో సూది పురుగు ఆకు ముడుత కలుగజేయడమే కాక కాయల పై సూది మొన రంధ్రాలు చేసి నష్టాన్ని కలుగజేసే అవకాశం వుంది. దీని నివారణకు ఎకరాకు 8 లింగాకర్ష బుట్టలు పెట్టాలి. క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) ఎమమెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |